**కథ**

# ఆల్ ది బెస్ట్

ఆఫీసులో ఉదయం పదకొండు గంటలప్పుడు ఎదురుగ్గా వచ్చి నిలబడి రాజారాంను చూస్తూనే ఆశ్చర్యపోయాడు ఆనందమూర్తి. రాస్తున్న కాగితాన్ని అలాగే వదిలేసి ''ఏన్నాళ్ళకెన్నాళ్ళకు...ఆఫీసు వెతుక్కుంటూ వచ్చావంటే ఇంకా నన్ను మరచి పోలేదన్నది ఖాయం... కూర్చో. అంతా కులాసానా?''

ఎదురుగ్గా వున్న ఖాళీ కుర్చీని చూపిస్తూ అన్నాడు.

''ముందు నిర్మలను కలవాలి'' అన్నాడు మరో మాట లేకుండా రాజారాం.

''ఏ నిర్మల''?

''మీ ఆఫీసులో ఎంతమంది నిర్మలలు వున్నారేం!''

''నాకు తెలిసినంత వరకూ మా డిపార్టుమెంటు లోనే యిద్దరున్నారు. మా ఫ్యాక్టరీలో మొత్తం ఉద్యోగస్థులు పదుహేను వందలమంది . లోపల ఇంకెంత మంది నిర్మలలు వున్నారో నాకయితే తెలీదు... నేను చేరి ఆరు నెలలే గదా అయింది!''

రాజారాం కూర్చున్నాడు నవ్వుతూ.

''నాకు కావాల్సిన నిర్మల పర్సనల్ డిపార్టుమెంటులో వుండి వుండవచ్చు... వాళ్ళమ్మ సరిగా చెప్పలేకపోయింది గాని ఆమె చెప్పిన మాటల్ని బట్టి నాకు అలా అనిపిస్తున్నది... అది మా అమ్మక్కయ్య కూతురు!''

'' ఓ ఆ నిర్మలా...అయితే ఆ అమ్మాయి మీ కజిన్ అన్నమాట!'' అన్నాడు ఆనందమూర్తి కళ్ళు తళుక్కున మెరవగా.

నిర్మల తనకు పరిచయం లేదుగాని ఆమెను చాలా సార్లు చూశాడు. ఫ్యాక్టరీ మొత్తంలో అంత అందమైన అమ్మాయి మరొకరు లేరు!... తను జాయినింగ్ రిపోర్టు యిచ్చిన నాడు తన సర్టిఫికెట్లు చూసింది ఆ అమ్మాయే. చాలాసేపు ఆ అమ్మాయి అందాన్ని ఆస్వాదిస్తూ అక్కడే వుండిపోయాడు- ఆ డిపార్టుమెంటుకు వేస్తున్నట్లుగా ఆర్డర్లు ఇచ్చేటంత వరకూ!

తరువాత ఆమెతో- మనస్సు ఎంతగా ఉవ్విళ్ళూరుతున్నా - పరిచయం పెంచుకునే అవకాశం కలగలేదు. అలాంటి విషయాల్లో అవకాశాలు వాటంతట అవి రావు-మనమే చొరవ తీసుకుని ముందుకు దూసుకు పోవాలనేది నిజమే అయినా-తను చొరవ తీసుకునేందుకు కాస్తంత భయపడిన మాట వాస్తవం!

ఇదుగో ఇప్పుడు ఈ రాజారాం రూపంలో వచ్చిన ఆ అవకాశం తనని ఆమెకు దగ్గర చేస్తుందేమో చూడాలి. వాళ్ళు పర్సనల్ డిపార్టుమెంట్‌లోకి కాలు పెడుతుండగానే ఆనందమూర్తి ప్రక్కగా వున్న రాజారాంను చూస్తూ- అసలే పెద్దవైన కళ్ళను మరింత పెద్దవి చేసింది నిర్మల.

''ఏరా అన్నయ్యా! నాకు ఇదో వింతలాగానే వుంది నీ రాక!''

ఆనందమూర్తి ఆమెను గమనిస్తూ కళ్ళార్పడం కూడా మరచిపోయాడు.

''ఈయన నీకు తెలుసుకదా!... నాకు అత్యంత ఆత్మీయుడు!''

''ఎక్కౌంట్సు గదూ మీరు వుండేది..మనిషి తెలుసుగాని పరిచయం లేదు అంతగా! ఇంతకీ నువ్వెప్పుడొచ్చావ్!''

''ఇంటికెళ్లి అమ్మకు కనబడే వస్తున్నాను గాని...పద క్యాంటీన్‌కు వెళ్లి కాఫీ త్రాగుతూ కబుర్లు చెప్పుకుందాం!''

ఎంత సుదినమీ రోజు!...ఆనందమూర్తి ఆనందానికి అంతులేకుండా పోయింది-తన కలలకు నిజరూపం ఇచ్చేటందుకే అన్నట్టుగా రాజారాం ఈ రోజునే ఊడిపడ్డాడు!

''తిట్టబోకుగాని...అరగంటలో నేను బయటపడాలి. నేను అబద్ధమాడుతున్నానని నువ్వు అనుకోకుండా వుంటే ఓ నిజం చెబుతాను. ఈ ఊరు నేనొచ్చి రెండేళ్ళు దాటింది...కనుక వచ్చి నిన్ను చూడకుండానే వెళ్లాను అని మాత్రం అపార్థం చేసుకోవద్దు...మరో మాట...వచ్చే నెలలో ఈ ఊళ్లోనే వారం రోజులు వుండాల్సిన పని వున్నది. అప్పుడు మీ వదిన్ని కూడా తప్పకుండా తీసుకువస్తాను. ఇపుడు జస్ట్ హలో చెప్పి వెళదామని వచ్చాను!'' అన్నాడు ఖాళీ కప్పును టేబుల్‌పైన పెడుతూ.

రాజారాం అయితే అన్నట్లుగా పది నిమిషాలలో అక్కడ నుంచి బయటపడ్డాడుగాని- ఆనందమూర్తి మాత్రం అతడిచ్చిన అవకాశాన్ని జారవిడుచుకోలేదు. నిర్మలకు మరింత దగ్గరవడానికి ఆ పరిచయాన్ని నిచ్చెనలా వాడుకున్నాడు!

★★★

మరురోజు ఆఫీసుకు వస్తూనే నిర్మల ఆనందమూర్తి సీటు దగ్గరకు వచ్చి ''అన్నయ్యా ఊరికి వెళ్లలేదు, ఈ రోజు సాయంత్రం బెంగుళూరు ఎక్స్‌ప్రెస్‌లో వెళుతున్నాడట. మిమ్మల్ని సికింద్రాబాద్ స్టేషన్‌కు అరున్నరకల్లా రమ్మనమన్నాడు!'' ఆమె ఆ మాట అనేసి తన ముందంతా చీకటి పులిమినట్టుగా ఆ గదిలో నుంచి వెళ్లిపోయింది.

రాజారాం వుంటేనేం వెళ్తేనేం. నిర్మల తన ముందు ఓ మెరుపులా మెరిసింది. తనకదే చాలు!

ఆమె వెళ్ళిన వైపునే శూన్యంలోకి చూస్తున్నట్టుగా చాలా సేపు చూస్తూ వుండిపోయాడు ఆనందమూర్తి!

ఆమెను ఇన్నాళ్ల నుంచి చూస్తున్నా ఈ రెండు రోజుల్లోనే తనకు చాలా దగ్గర అయినట్టు అనిపిస్తోంది- ఆత్మీయుడి బంధువుతనకూ ఆత్మీయురాలే!

సాయంత్రం ఆఫీసు అయింతర్వాత సికింద్రాబాద్ స్టేషన్‌కు బయల్దేరుతూ నిర్మల దగ్గరకు వెళ్లాడు. ''మీరు కూడా వస్తున్నారా?'' అంటూ - అదొక మిష అంతే!

ఆమెను చూడాలని...ఆమెతో మాట్లాడాలని..మెరిసే కళ్లల్లో కళ్లు పెట్టి ఆనందించాలని !

''రావటంలేదండి..నాకు వేరే పనుంది... ఇంటికి వెళ్లాలి!''

నీరసపడిపోయాడు ఆనందమూర్తి.

-ఆమె వస్తే ఓ గంటసేపు రాజారాంతో మాట్లాడేదానికంటే ఆమెను చూస్తూ ఆనందాన్ని అనుభవించవచ్చు!

ఏదో పోగొట్టుకున్న వాడిలా దిగులుగా బయటకు వచ్చేశాడు ఆనందమూర్తి. ఆ తరువాత స్టేషన్ ముందు అడుగులు వేస్తుండగానే రాజారాం ఆటో దిగుతూ కనబడ్డాడు.

''ఏమైందిరా...నిన్ననే వెళతానన్నావు కదా!''

''రాత్రి పనయ్యేటప్పటికి పది గంటలయింది...హోటల్లో హాయిగా పడుకుని పొద్దున్నే మా పిన్నీ వాళ్లింటికి వెళ్లి అక్కడే భోజనం చేసి కబుర్లు చెబుతూ కూర్చున్నాను. నీ బ్రహ్మచారి గదిలోకి వచ్చినా హోటల్ కూడే గదా!'' అన్నాడు రాజారాం నవ్వుతూ.

యిద్దరూ ప్లాట్‌ఫారం మీదకు వెళ్లారు. రాజారాం బుక్‌స్టాల్లో రెండు ఇంగ్లీషు మ్యాగజైన్లు కొనుక్కున్నాడు. ఇంకా ప్లాట్‌ఫారం మీదకు రైలు రాలేదు. అందుకని ప్లాట్‌ఫారం చివరకు ఎవ్వరూ లేని చోటకు వెళ్లారు ఇద్దరూ కబుర్లు చెప్పుకుంటూ.

''అవునురా! ఇంతకీ పెళ్లెప్పుడు.. ఈసారి వచ్చేటప్పటికి నువ్వు వంటరిగా ఉన్నావో ఊరుకునేది లేదు''!

ఆనందమూర్తి పెద్దగా నవ్వాడు.

''ఇపుడు నా పెళ్ళి నీ చేతిలో వున్నది!''

అతడి ఆంతర్యం అర్థం కానట్లుగా మిత్రుడి ముఖంలోకి చూస్తూ వుండిపోయాడు రాజారాం.

''చెప్పు! నేనేం చేయగలను...నువ్వు పెళ్లి చేసుకుంటే చూసి సంతోషించడం తప్ప!''

''నేను నిర్మలను వివాహం చేసుకోవాలనుకుంటున్నాను. నీ సాయం గనుక లభిస్తే!''

రాజారాం రెప్పలార్పడం కూడా మరచిపోయిన

ట్టుగా మిత్రుడిని చూస్తూ వుం పోయాడు.

''అన్నీ ఆలోచించుకునే ప ట్లాడుతున్నావా?''

''ఆమె అంత అందగా ని కాకపోవచ్చుగాని- ఆమెను ప్రేమించే హృదం ం వున్నది నాకు!'' రాజారాం మాటలు తనకు అర్ధమయినాయి అన్న ట్టుగా ముఖం చిన్నబుచ్చుకు యూ అన్నాడు.

''నువ్వు సీరియస్‌గా ఆ ట చెబుతుంటే నేను తప్పకుండా ప్రయత్నిస్తాను. ఐ యూ లైకిట్!''

''తప్పకుండా...థాంక్యూ!

''మీ వాళ్లు ఈ వివాహ ికి ఒప్పుకుంటారనే నమ్మకం నీకున్నదా?'' కళ్ల చికిలించి మిత్రుడి ముఖంలోకి చూస్తూ అడిగాడ రాజారాం.

''ఇందులో వాళ్లు ఒప్ప కోకపోవడానికి ఏము న్నది... నీ కజిన్ అంటే మ కులమే కదా! ఆపైన అందముంది...చదువుంది. ఉద్యోగ ముంది...ఇంకేం కావాలి?''

''మూడేళ్ల కొడుకు కూడా వున్నాడు!''

ఆనందమూర్తి ఆమాట ంటూనే బిత్తరపోయిన ట్టుగా రాజారాం ముఖంల ికి చూశాడు ఖంగా రుగా...''అదేవిటి... ఆ అ ్మయికి పెళ్లయిపో యిందా...మరి మెళ్లో ..?''?

అతడి మాటల్ని కత్తి స్తున్న ట్టుగా- ''పెళ్లయిన ఆరు లలకే ఆమె భర్త ఓ యాక్సిడెంట్‌ల మర ణించాడు... అప్పటికే ఆమె మూడో నెల గర్భవతి!.. ఈ విషయ నీకెవ్వరూ చెప్పలేదా?'' అన్నాడు ఆశ్చ ంగా మిత్రుడి ముఖంలోకి చూస్తూ రాజారా

స్థబ్దుగా నిలబడిపోయా ఆనందమూర్తి.

''నిర్మల గురించి నేను ఎప్పుడైనా ఎవ్వరితోనైనా మాట్లాడే అవసరం నాకు కలగలేదు!''

ఆనందమూర్తి ఆషాక్‌లో వుండగానే ఫ్లాట్‌ఫారం మీదికి రైలు వచ్చేసింది.

''వచ్చే వారం ఇదే రోజు నా ఇంటి నెంబరుకు ఫోను చేయి. ఎవ్వరైనా తన పరిస్థితిని అంగీకరించి ి ాహం చేసుకునే విశాల హృదయుడు దొరికితే రలా వివాహం చేసుకో వడానికి నిర్మల సుముఖంగా న్నట్లుగా నేను గ్రహిం చాను. తొందరేం లేదు, గా ఆలోచించుకుని నిర్ణయం తీసుకో..''

★★★

సరిగ్గా వారం రోజుల తరా త ఆనందమూర్తి రాత్రి తొమ్మిది గంటలప్పుడు రాజారా కు ఫోను చేశాడు.

''ఏం నిర్ణయించుకున్నావ్ '

''ఆ కారణంతో నేను వె క్కు వెళ్ళాలని అనుకో వ ం లేదు!''

''మీ వాళ్లు ఒప్పుకుం టా రా మరి?''


''నిర్ణయం నాది... వాళ్ళకు ఛాన్సు ఇవ్వదలచుకో లేను!'' చాలా ద్య ఢంగా అన్నాడు ఆ ందమూర్తి.

''నిర్మలను కలుస్తు న్నావా!''

''ఓ నిశ్చయానికి వచ్చింతరువాత అమెను కలువకుండా వుండ డంలో అర్ధం లేదనిపిం చింది''

''వాళ్ళింటికి వెళ్లావా?''

''వారం రోజుల్లో అంత మరీ చొరవ తీసుకో లేకపోయాను'' నవ్వాడు ఆనందమూర్తి. ''ఒక్కసారి ఆ పిల్లవాడిని చూస్తే మంచిదని. అలా చూసినపుడు నీలో మార్పు ఏమైనా కనిపిస్తుందేమోనని''



పి.ఎస్.నారాయణ

''అవసరం లేదు, అలా చూడవలసి వచ్చినా నాలో మార్పురాదు.... ఎందు

కంటే నిర్మలకు ఆత్మీయుడు నాకూ ఆత్మీయుడు అవుతాడు గనుక!''

''దట్స్ గుడ్ ...నేను నిర్మలతో మాట్లాడతాను. వచ్చే నెలలో ఓవారం రోజులు అక్కడ వుండేలా వస్తానని చెప్పాను గదా!''

''కాని ఆమె ఏమంటుందో అనే తపన నన్ను, నన్నుగా నిలవనీయకపోవచ్చు! అలసం అమృతం విషం అన్నారు''

రాజారాంకు నవ్వాగలేదు. ''ఓకే..ఓకే..అర్థమయింది..ఇపుడే నిర్మలకు ఫోను చేస్తాను. నీకు దగ్గరలో ఫోను వున్నదా? ఎవ్వరైనా నిన్ను పిలమంటే పిలుస్తారా మరి''

''నేనే నీకు సరిగ్గా అరగంట తర్వాత ఫోను చేస్తాను''

''ఫైన్''

''మరో విషయం గూడా..!''

''ఏమిటది?''

''నాకు బ్యాంకులో పి.వోగా సెలెక్షన్ వచ్చింది. ఇంకా ఎక్కడ పోస్టు చేసేది తెలియదు. ఓ మిత్రుడి ద్వారా ఈరోజే ఆ వార్త అందింది!.. త్వరలోనే ఈ ఉద్యోగానికి గుడ్‌బై చెప్పేస్తాను!''

''కంగ్రాచులేషన్స్''

''నిర్మలను వివాహం చేసుకోవాలని దృఢ నిర్ణయానికి అదో కారణం గూడా. కొత్త ఊర్లో కొత్త సంసారం... ఎవ్వరికీ ఇది ఆమెకు రెండవ వివాహమని, ఆ కుర్రవాడు ఆమె మొదటి భర్త కుమారుడని తెలియకుండా వుంటుంది. నిశ్చింతగా ఎవ్వరైనా ఏమైనా అంటారనే భయం లేకుండా మా సంసారాన్ని నడిపేయవచ్చు'' అన్నాడు ఆనందమూర్తి.

అతడి ఆనందంలో ఉద్విగ్నత గూడా వున్నది. నిర్మల తన స్వంతం కాబోతున్నది!

''చాలా బాగున్నది నీ ఆలోచన - విష్ యు ఆల్ ది బెస్ట్!''

అరగంటలో మరోసారి చేస్తానని హెచ్చరిస్తూ ఫోను పెట్టేశాడు ఆనందమూర్తి!

★★★

తొమ్మిది గంటల పదిహేను నిమిషాలవుతుండగా ఫోను గణగణ మ్రోగింది. ఆ మోత వింటూనే- ఎస్టీడీ అన్నట్టుగా ఆదుర్దాగా వెళ్ళి ఎత్తింది నిర్మల రిసీవరును.

''నేను రాజారాంను''

''హాయ్! ఏమిటి ఈ అర్ధరాత్రి పలకరింపు''

''తొమ్మిదిన్నర కాలేదు తల్లీ ఇంకా''

''సరే సంగతేమిటో చెప్పు'' నవ్వింది నిర్మల.

''నీకో గుడ్‌న్యూస్.. నేను మొన్న వచ్చినపుడు జరిగిన సంభాషణకు తరువాయి భాగం.''

''అర్థమయిందిలే... ఎవరా మగమహారాజు''

''ఆనందమూర్తి!''

క్షణం నిశ్శబ్దం ఏర్పడింది ఇద్దరి నడుమా.

''ఏమిటి బిగుసుకుపోయావ్?''

''నేను బిగుసుకుపోలేదు... నన్ను చూసి మీ మిత్రుడు అంతగా బిగుసుకుపోయాడేమిటాని ఆలోచిస్తున్నాను!'' అన్నది నిర్మల పకపక నవ్వుతూ.

''ఎగతాళి కాదు సీరియస్‌గా చెబుతున్నాను!''

''నేను ఎగతాళిగా నవ్వడం లేదు. సీరియస్‌గానే!''

''నీ అభిప్రాయం చెప్పు!''

''వాళ్ళ పెద్దవాళ్ళు ఒప్పుకున్నారటనా?''

''అన్నీ ఆలోచించుకున్నాడు వారం రోజుల పాటు... నేను సర్వం విడమరచి చెప్పాను !''

''అలాగా!'' అంటూ ఒక్క క్షణం ఆలోచిస్తున్నట్టుగా అన్నది.

''ఇంకో విషయం కూడా... అతడికి బ్యాంక్‌లో పివోగా సెలెక్షన్ వచ్చింది. కొత్త ఊర్లో కొత్త కాపురం పెట్టాలని... అక్కడ మీ విషయం ఎవ్వరికీ తెలిసే అవకాశం వుండదు. ఎవ్వరూ చెవులు కొరుక్కోకుండా మీ బుజ్జివాడు అతడికీ బుజ్జివాడిలాగానే మారిపోతాడనేది అతడి ఆశ! నాకూ అతడి ఆలోచన చాలా బాగున్నదనిపించింది!''

''నాకు పరమ అసహ్యంగా వున్నది!'' అన్నది నిర్మల సీరియస్‌గా.

''ఏం మాట్లాడుతున్నావ్?'' కొలుకుని ఒక్కక్షణం తరువాత అన్నాడు రాజారాం.

''కాక ! ఆ దొంగ బ్రతుకెందుకురా... రేపు ఏ బడుద్ధాయి ద్వారానో అసలు విషయం నలుగురికీ తెలిసిందనుకో. మీ మిత్రుడు నన్ను వదిలేస్తాడా?'' కోపంగా అన్నది.

తడబడ్డాడు రాజారాం.

''అదికాదే..''

''ఏది కాదురా... పెళ్ళాం ఛస్తే దర్జాగా పీటల మీద కూర్చుని మళ్ళీ కట్నాలు, లాంఛనాలతో సహా గుంజి మొగవాడు రెండో పెళ్ళి చేసుకోవచ్చా... కానీ ఆడది రెండో పెళ్ళి చేసుకోవాలంటే రహస్యంగా ఎవ్వరికీ తెలియని చోటికి పారిపోవాలా!.. సిగ్గు లేదట్రా అలా మాట్లాడటానికి. ఇలాంటి బోడి సంబంధాలు ఎప్పుడూ నాకు తీసుకురాకు. అలాంటి వెధవ బతుకు బ్రతికే దానికంటే ఇలా విధవగా బ్రతకడమే మనస్సుకు శాంతిగా వుంటుంది. ఒక్కటి గుర్తుంచుకో...ఎవ్వడైనా సరే దర్జాగా నలుగురిలో నా చెయ్యి పట్టుకుని నా భార్య అని చెప్పుకోగలిగినవాడికే- భార్యగా మరోసారి అవ్వడం అంటూ జరిగితే- అవుతాను... అదుగో బుజ్జిగాడు ఏడుస్తున్నాడు.. ఫోను పెట్టేస్తున్నాను!''

ఠక్కున ఫోను పెట్టేసింది నిర్మల... ముక్కుపుటాలలో నుంచి వెచ్చగా ఆవిర్లు బయటకు వస్తుండగా !

రాజారాం నెంబరు కోసం పదినిమిషాల నుంచి తిప్పలుపడుతున్న ఆనందమూర్తికి -నిర్మల ఫోనుపెట్టేసిం తరువాత గాని కనెక్షన్ దొరకలేదు!

★★★

మరునాడు ఉదయం కంపెనీ ముందు కాంపౌండ్‌లో బస్సు ఆగినప్పుడు-

నీరసంగా దిగిన ఆనందమూర్తిని చూస్తూనే నిర్మల వడివడిగా అతడి ముందుకు వచ్చింది.

''ఆనందమూర్తిగారూ! మీరు బ్యాంక్ పి.వోగా సెలెక్ట్ అయ్యారుట కదా! ఆల్ ది బెస్ట్!...'' అన్నది అతడి వైపు చేయిజాస్తూ...

ఆనందమూర్తి ఉలిక్కిపడి ఆమెనే చూస్తూ వుండిపోయాడు- ఆమె చేతిని అందుకోవాలా వద్దా అన్నట్టుగా ఆలోచిస్తూ.

★

